కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 19 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

### తెలుగు ప్రజల ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన

# మహనీయుడు ఎన్టీఆర్...

- నట సార్వభౌముడు, మాజీ సీఎంకు ఘన నివాళులు
- సంక్షేమ పథకాలకు ఆద్యుడు తారకరాముడు
- ఘనంగా కొనియాడిన ఖమ్మం జిల్లా ప్రముఖులు

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు దగ్గరలోని మైసమ్మ గుడి వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా లోని అన్ని రాజకీయ పార్టీల నేతలు, ఉద్యోగ సంఘాల నేతలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఎన్టీఆర్ కు ఘనంగా నివాళు లర్పించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి భారతదేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఒక లెజెండ్ ఎన్టీఆర్ అని వివిధ రాజకీయ పార్టీల నేతలు పేర్కొన్నారు. భారతదేశంలోనే కాక ప్రపంచంలోనే తెలుగుజాతికి ఒక గుర్తింపు తీసుకువచ్చిన ఎన్టీఆర్ సినిమా రంగంతో పాటు రాజకీయ రంగంలో



కూడా తనదైన ముద్ర వేశారని, పేద ప్రజలకు రెండు రూపాయల మిగతా 2లో..



## ప్రజా పోరాటాల సారథి సిపిఐ(ఎం)..

- రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి
- 20వ తేదీన వైరా పేదలు మున్సిపాలిటీ వద్దకు రావాలి.
- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

4



పెద్ద కర్మ



మా తండ్రి గారైన
కీ॥శే॥ శ్రీ మారెడ్డి వెంకట నర్సయ్య గారు
తేది: 10-01-2025 శుక్రవారం (ముక్కోటి ఏకాదశి) నాడు స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.
తేది: 20-01-2025 సోమవారం రోజున వారి పెద్దకర్మ జరుపబడును కావున తామెల్లరూ విచ్చేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చగలరని మా యొక్క మనవి.

కార్యస్థలం
హరిత గార్డెన్స్, ఖమ్మం - ఇల్లందు రోడ్, ఖమ్మం
సమయం : ఉదయం 11.45 ని॥లకు

ఇట్లు
భార్య: కీ॥శే॥ రాధమ్మ గారు
కుమారులు - కోడల్లు : సీతారామయ్య - మాధురి, నాగేశ్వరరావు - ఉమ మహేశ్వరి, వీరయ్య - సుధారాణి,
మనవలు, మనవరాళ్ళు మరియు కుటుంబ సభ్యులు
ఇంటి నెం.15-13-82, opp.టిడిపి ఆఫీసు,బ్యాంక్ కాలని, ఖమ్మం.

## తెలుగు ప్రజల ఆత్మ గౌరవ పతాక నందమూరి తారక రామారావు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

“సదా మిమ్మల్ని స్మరించుకుంటూ..తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారకరామారావు గారి 29 వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం బైపాస్ రోడ్ ఎన్టీఆర్ సర్కిల్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించిన చింతనిప్పు కృష్ణ చైతన్య ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ 29 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ యుగపురుషుడు ఎన్టీఆర్ కి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారత రత్న ఇవ్వాలి అని కోరారు.

# తెలుగు ప్రజల ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన

# మహనీయుడు ఎన్టీఆర్...

(మొదటిపేజీ తరువాయి..)

కిలో బియ్యం లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వక్తలు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బలహీనవర్గాలకు చెందిన అనేకమంది యువకులను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ఉన్నత స్థాయిలో నిలిపారని మహిళలకు ఆస్తి హక్కులో వాటా కల్పించారని ,ఇలాంటి మహోన్నతమైన వ్యక్తి తెలుగు జాతి ఉన్నంత కాలం వారి హృదయాల్లో పదిలంగా ఉంటారని తెలిపారు ఇటువంటి లెజెండ్ కు భారతరత్న ప్రకటించాలని ఎన్టీఆర్ అభిమానులందరూ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథమ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు



గుంటుపల్లి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆర్ జె సి కృష్ణ, తాళ్లూరి జీవన్ కుమార్, ఖమ్మం నగర కార్పొరేటర్లు కర్ణాటి కృష్ణ, చిరుమామిళ్ల లక్ష్మీ, సరిపుడి రమాదేవి, కొత్తపల్లి నీరజ, నాగండ్ల కోటి, తెలుగుదేశం, కాంగ్రెస్, టిఆర్ఎస్, సిపిఎం కు సంబంధించిన నాయకులు కొండబాల కరుణాకర్, విక్రమ్, తిరుపతి రావు, నల్లమల వెంకటేశ్వరరావు, తోటకూర శివయ్య, మందడుపు సుధాకర్, పులిపాటి ప్రసాద్, మందటి నరేష్ చౌదరి, మల్లెంపాటి అప్పారావు, ఫోట్ల శ్రీకాంత్, మొరంపూడి ప్రసాద్, నాగార్జున శ్రీను, పాలడుగు కృష్ణ ప్రసాద్, జట్ల శ్రీనివాసరావు, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, సరిపూడి సతీష్, పైడిపల్లి సత్యనారాయణ, వల్లభనేని రామారావు, వక్కవంతుల వంశీ, వడ్డెం విజయ్, చుంచు గోపి, వైకుంఠం శ్రీనివాసరావు, యనమద్ది రాధాకృష్ణ, గొల్లపూడి హరికృష్ణ, చేతుల నాగేశ్వరరావు, కట్టా కృష్ణార్జున, వనమా విశ్వేశ్వరరావు, పాపినేని రమేష్, కర్నాటి వీరభద్రం, ఉప్పర్ల వెంకటేశ్వరరావు, దుద్దుకూరి సత్యనారాయణ, చీకటి రాంబాబు, రాజేశ్వరి, స్వాతి, మేకల సత్యవతి, చావా రామారావు, నల్లమల శీను, చావా అజయ్ ఇంకా అనేకమంది ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేసిన వనమా వాసు గారికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఏవీఎస్పీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల



దుమ్ముగూడెం కెరటం న్యూస్

చలో భద్రాచలం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్తు ఆధ్వర్యంలో కోయి నర్సాపురం గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఏ వి ఎస్ పి రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు మాట్లాడుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టినటువంటి చలో భద్రాచలం ఐటిడిఏ ముట్టడి కార్యక్రమానికి ఆదివాసీలు అధిక సంఖ్యలో కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంత హక్కులను ప్రభుత్వము ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు తుంగలోకి తొక్కుతున్నారని మండిపడ్డారు. జీవో నెంబర్3, గిరిజన సంక్షేమ శాఖలో 29 విభాగాల జీవోలను కలిపి 100% ఆదివాసీల రిజర్వేషన్ కు పటిష్టమైన చట్టం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేయాలని లంబాడీలకు ఎస్టి హోదా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో వర్స. నాగేష్ వర్సా. రమేష్ కనితి భద్రయ్య తెల్లం సీతయ్య మడకం శంకర్ కురసం రవి సోయం. పాయం. చందు మడకం. లక్ష్మణ్ రమేష్ తుర్రం. కీర్తన కారం బిందు కారం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఎస్ఇకి మెమోరాండం

- 20వ తేదీ నుండి నిరాహార దీక్షలు ప్రారంభం
- ఆర్టిజన్ల కన్వర్షన్ వెంటనే చేయాలి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

విద్యుత్ సంస్థలలో అనేక ఏళ్ల తరబడి పని చేస్తున్న సబ్ స్టేషన్ ఆపరేటర్ , కంప్యూటర్ ఆపరేటర్లు ను ఆర్టిజన్ అనే పేరుతో సంస్థలో విలీనం చేసుకుని 6సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు వారికి ఎలాంటి పూర్తిస్థాయి ఉద్యోగ హక్కులు ఇవ్వలేదు . ఇకనైనా హక్కులు ఇవ్వాల్సినదిగా కోరుతూ అర్హత బట్టి వివిధ పోస్టులలో కన్వర్షన్ చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర వ్యాప్తము గా ఈ నెల 20 నుండి 24 వరకు ఐదు రోజులు ఎస్ఇ ఆఫీసుల వద్ద రిలే నిరాహార దీక్షలు జరుగనున్నాయి . వీటికి మద్దతు కోరుతూ అధికారులకు కార్మిక నాయకులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా ఎస్ఈ.సురేందర్ , డివిజనల్ ఇంజనీర్లు రామారావు , నాగేశ్వరరావు , ట్రాన్స్కో స్ ఈ వారికి వినతి పత్రంములు ఇవ్వడం జరిగింది . యూనియన్లకు అతీతంగా జరిగే రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో అందరూ పాల్గొనవలసినదిగా





జేఏసీ చైర్మన్ గంట శ్రీనివాసరావు పిలుపునివ్వడం జరిగింది . అనేక సంవత్సరాలు తరబడి విద్యుత్ శాఖలో ఎదుగు బోదుగు లేకుండా పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకి ఏపీఎస్సీబీ రూల్స్ అమలు చేసి , కన్వర్షన్ చేయాలని సంస్థలో అవకాశం కల్పించాలని దీనికి అందరూ కలిసి రావాలని తెలియజేయడం జరిగింది . ఈ ప్రభుత్వమైన ఆర్టిజన్ ల బాధలు అర్థం చేసుకుని తగు న్యాయం చేయాలని కమిటీ కోరినది.ఈ కార్యక్రమంలో చైర్మన్ గంటా శ్రీనివాసరావు , శ్రీకాంత్ , ఎల్. వి కృష్ణారావు , సంధ్య , ఖైరున్నీస , స్వప్న , నాగలక్ష్మి , రజిని , హరిత , గ లు పాల్గొన్నారు . వివిధ కార్మిక సంఘ నాయకులైన టీ.శేషగిరి రావు , ఎం .సత్యనారాయణ రెడ్డి ,ఎం.ప్రసాద్ , ముడిక శ్రీనివాస్ , బి.ఉపేందర్ , చెన్నారావు తదితరులను కలిసి మద్దతు ఇవ్వవలసినది గా కోరారు.

# తెగుళ్ల పాలిట వజ్రాయుధం

# అశోకా సీడ్స్ విష్ణు తేజ





**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

హైబ్రిడ్ మిరప సాగులో అంచనాలకు మించి దిగుబడులు సాధిస్తూ.. చీడపీడలకు వైరస్ తెగుళ్ళకు, తెల్ల దోమ, నల్లి, తదితర తెగుళ్ల పట్ల విష్ణు చక్రంలా అశోక సీడ్స్ వారి విష్ణు తేజ అనే మిర్చి విత్తనాలు రైతులకు నమ్మకమైన దిగుబడి ఇస్తున్నాయని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం మక్కపేట గ్రామంలోని శ్రీనివాస సీడ్స్ అధినేత ధారబోయిన వీరబాబు అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా మధిర మండలం సిరిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన అశోక సీడ్స్ వారి విష్ణు తేజ అనే హైబ్రిడ్ మిర్చి సాగు వ్యవసాయ ప్రదర్శన నిర్వహి ంచారు. ఈ ప్రదర్శనలో ఖమ్మం జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన అన్నదాతలు వందలాదిగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా అశోక సీడ్స్ సేల్స్ ఆఫీసర్ సురేష్, ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్ శ్రీ శ్రీనివాస సీడ్స్ అధినేత.. దారబోయిన వీరబాబు మాట్లాడుతూ... అన్ని రకాల తెగుళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొనే విష్ణుతేజ అనే హైబ్రిడ్ మిర్చి విత్తనాలు అధిక దిగుబడులు ఇస్తున్నాయి అని అన్నారు. విష్ణు తేజ విత్తనాలు కావలసినవారు మక్కపేటలోని శ్రీనివాస సీడ్స్ లో తీసుకోవచ్చని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విష్ణు తేజ సీడ్స్ సాగు చేసి మంచి దిగుబడులు సాధిస్తున్న రైతు సిరియాల నరసింహారావుకు డిస్ట్రిబ్యూటర్ ధారమైన వీరబాబు తో పాటు ప్రముఖ రైతులు, అశోక సీడ్స్ ఉద్యోగుల సమక్షంలో రైతును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతులు సిరియాల వెంకటేశ్వరరావు, బలుమూరి వెంకటేశ్వరరావు, షేక్ నాగుల్ మీరా, నీలకంఠం రామబ్రహ్మం, గాదె బాలకృష్ణ, ముచ్చు శ్రీనివాస రావు, వేణు, జానయ్య, తన్నీరు కృష్ణ, పసుపులేటి కిషోర్, మాధవరావు, కృష్ణారావు, మందడపు సతీష్, వెంకటేశ్వర్లు, కృష్ణారావు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, చీదిరాల వెంకటేశ్వర్లు, వనమా పిచ్చయ్య, కోన నరేందర్ రెడ్డి, చావా వేణు, సైదిరెడ్డి, నంబూరి శ్రీను, కంపెనీ ఉద్యోగులు మన్నేపల్లి గోపి, దంతమల్ల వంశీ, సైదేశ్వర రావు, అశోక సీడ్స్ సేల్స్ మేనేజర్ సురేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.







## అఖిలాండ ప్రజా నాయకుడు నందమూరి



దుమ్ముగూడెం కెరటం న్యూస్

నేషనల్ ఫ్రంట్ చైర్మన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, అఖిలాండకోటి ప్రజానాయకుడు కీ"శే"నందమూరి తారక రామారావు 29.వ.వర్ధంతిని టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈసందర్భంగా మండల కేంద్రం లక్ష్మీ నగరం సెంటర్ లో తెలుగు దేశం పార్టీ జెండాను మండల కన్వీనర్ కొమురం దామోదర రావు ఆవిష్కరించారు అనంతరం ములకపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు,పాలు పండ్లుపంచిపెట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు".అనేవానుడికి నిదర్శనం డాక్టర్ నందమూరి తారక రామారావు అన్నారు. పేదప్రజల ఆశాజ్యోతి అని, రాజకీయ రంగంలో ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు, సంక్షేమ పథకాలు నేటికీ వివిధ పేర్లు మార్పు చేసుకొని కొనసాగుతున్నాయని,ఆనాడు అయన ముందుచూపు తో చేసిన సంస్కరణలు,పేదల పట్ల, అభివృద్ధి ప్రాంతాలుగా కొనసాగుతున్నాయని కొనియాడారు.. ఈకార్యక్రమంలో కెల్లా వేణు,ముళ్ళపూడి ప్రసాద్,తాళ్లూరి వీర్రాజు,సీరపు వీర్రాజు, తాతారావు,నల్లూరి వీర్రాజు,జీరి. సత్యనారాయణ నరసింహా రావు, భాస్కరా చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాల సారథి సిపిఐ(ఎం)..

- రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి
- 20వ తేదీన వైరా పేదలు మున్సిపాలిటీ వద్దకు రావాలి.
- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు జనవరి 25 నుండి 28 తేదీ వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని, మహాసభల సందర్భంగా 25వ తేదీన గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో పార్టీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. శనివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో సిపిఐ(ఎం) బృందం పర్యటించింది. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ సిపిఐ(ఎం) ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రైతులకు సాగునీరు, గిట్టుబాటు ధరలు కోసం, భూమిలేని నిరుపేదల సమస్యలు, కార్మికుల హక్కులు, కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు. నిరంతరం పేదలు, కార్మికులు, ఉద్యోగులు, కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్నామని, ప్రజాస్వామ్యం, లౌకిక విధానం, సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని, వ్యవసాయరంగాన్ని దివాలా తీయించాయని, విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని ఆయన అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలి డిమాండ్ చేశారు. 20వ తేదీన మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పేదలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నవారు, ప్రభుత్వ ప్రకటించిన లిస్టులో పేర్లు లేనివాళ్ళందరూ వైరా మున్సిపాలిటీ వద్దకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, శాఖా కార్యదర్శి సంక్రాంతి పురుషోత్తమరావు, పార్టీ సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి నేత కుంజా వెంకన్న మృతి

- నివాళులర్పించిన సిపిఎం నాయకులు



కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

ప్రజానాట్యమండలి కళాకారుడు కారేపల్లి మండలం ఎర్రబోడుకు చెందిన సిపిఎం సభ్యుడు కుంజా వెంకన్న(46) శనివారం మృతి చెందారు కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతున్న ఆయనను ఖమ్మం ఆసుపత్రిలో చేర్పించి చికిత్స నిర్వహిస్తుండగా శనివారం పరిస్థితి నుంచి మృతి చెందారు. మూడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. అప్పటినుండి అనారోగ్య సమస్యలతో కుంజా వెంకన్న ఇబ్బందులు పడుతున్నారు. బిల్డింగ్ వర్కర్ కూడా అయిన వెంకన్న ప్రజానాట్యమండలి కళాకారుడుగా సిపిఐ(ఎం) కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని ప్రజలను ఉత్తేజితులను చేసేవాడు. మృతుడు వెంకన్న కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుంజా వెంకన్న మృతదేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, సీపీఎం నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య పండగ కొండయ్య, దమ్మాలపాటి ప్రభాకర్, కురసం శ్రీను, కరపటి సీతారాములు, బోనగిరి యాదగిరి, కరకపల్లి రాజమల్లు, ఈసం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ శ్రీనివాసరావు, కుర్సం సత్యనారాయణ, కడియాల సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు అడపా పుల్లారావు కడియాల రాజు తదితరులు ఉన్నారు.

# తెలుగోడి ఆత్మాభిమాన ప్రతీక "ఎన్టీఆర్"..!! :ఆర్జేసి కృష్ణ





ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

తెలుగు ప్రజల ఆత్మాభిమాన ప్రతీక ఎన్.టి.ఆర్ అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు.శనివారంమాజీ ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఖమ్మం లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి కృష్ణ నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాజకీయాలతోపాటు దేశ రాజకీయా లపైన ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారని తెలిపారు. అదే సమయంలో రాజకీయాల్లో అతి తక్కువ సమయంలో పెను సంచలనమే సృష్టి%శ%చారన్నారు.1983, 1984, 1985 వరుసగా మూడేళ్లు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత ఎన్టీఆర్కు దక్కుతుందన్నారు..ప్రాంతీయ పార్టీలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రామనాథం తాళ్లూరిజీవన్, వాసు,పులిపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మార్కెట్ చైర్మన్‌కు అభినందనల వెల్లువ



- **కృతజ్ఞతలు తెలిపిన హనుమంతరావు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం మార్కెట్ నూతన చైర్మన్‌గా నియమితులైన యరగర్ల హనుమంతరావుని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్ కమిటీ యాదవ సోదరులు సారిక పాపారావు, చిలకల ఆదినారాయణ, రావుల శీను, వీర్ల రవికుమార్, పరిటాల వీరబాబు, ఉపేందర్, జక్కుల నరేష్, చెన్నాల మదన్, వెంకటనారాయణ, కోడి హరినాథ్ బాబు, కోడే వీరబాబు, ముత్తయ్య, జంగం రమేష్,మెట్టల కృష్ణ, కర్ణాకర్, గుడిచుట్టు గోపి, రావుల మాధవరావు, గుడిచుట్టి తిరుమలరావు, మల్లేశం ,సార్కి రాము,సత్తి పెద్ద వీరబాబు వీరబాబు, రామారావు, కన్నయ్య, బలింగస్వామి, తదితర యాదవ సోదరులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు పెద్దపీత వేశారనడానికి మార్కెట్ కమిటీ చైర్మన్ గా హనుమంతరావు గారి నియామకం నిదర్శనం అన్నారు. అదే విధంగా యాదవ ముద్దు బిడ్డ యరగర్ల హనుమంతరావు గారిని తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ అయిన ఖమ్మం అగ్రికల్చర్ మార్కట్ కు చైర్మన్ గా నియమించినందుకు వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# దుమ్ముగూడెం ముత్యాలమ్మ అమ్మవారికి గరిగను కానుకగా అందజేసిన భక్తులు



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

రూపవతిలు ఇత్తడిగరిగెను ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్ రెడ్డికి శనివారం అందజేశారు. ఆలంపల్లి వెంకటరత్నం తల్లిదండ్రులు కొత్తూరి. ఆదినారాయణ వారి శ్రీమతి పుల్లమ్మ పూర్వ దుమ్ముగూడెం వాస్తవ్యులు కావడంతో వారి జ్ఞాపకార్థం అమ్మవారికి గరిగను అందజేసినట్లు భక్తులు తెలిపారు. ఈ ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్ రెడ్డి వారికి ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికి గరగను అందుకొని అమ్మవారి ముందు ఉంచి పూజలు నిర్వహించారు.

# తల్లాడ రమేష్ నియామకం పట్ల ఆర్యవైశ్యుల హర్షం





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా తల్లాడ రమేష్ ని నియమించడం పట్ల ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి కృతజ్ఞతలు తెలిపారు, ఇలాగే మంత్రి తుమ్మల నాగేశ్వరావు అభివృద్ధి కార్యక్రమాల్లో ఖమ్మం నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపాలని వారి సందర్భంగా కొనియాడారు, రాబోయే రోజుల్లో మంత్రివర్యులు చేసే అభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతుగా పాలు పంచుకుంటామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం ఉమా, మేళ్లచెరువు వెంకటేశ్వర్రావు, కొప్పు నరేష్, వజినేపల్లి శ్రీను, పుల్లఖండం నాగేందర్, వేములపల్లి వెంకన్న, కటకం గిరి, పాలవరపు కోటేశ్వర్రావు, పుల్లఖండం రమేష్, రాయపూడి వెంకట్, కాళ్ళ పాపారావు సోమా నరేష్ తేరాల ప్రవీణ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

- **అన్నదాన కార్యక్రమం**
- **ముఖ్యాతిథిగా కూరపాటి వెంకటేశ్వర్లు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**



మూడవ పట్టణం హర్కార బావి సెంటర్ నందు సర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 29వ వర్దంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ముఖ్యఅతిథిగా కూరపాటి వెంకటేశ్వర్లు పాల్గొని సర్గీయ శ్రీ నందమూరి తారకరామా రావు ఫోటోకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో గుత్త సీతయ్య , మాజి మున్సిపల్ కౌన్సిలర్ పెనుగొండ ఉపేందర్ రావు , కందిబండ నరసింహారావు , బాతురాజు కనకయ్య , ఎస్ వి రమణ , సోమిశెట్టి వేంకటేశ్వర్లు , పులకల వీరయ్య , పులకల వెంకన్న , సన్నె అనిల్ , మల్లికార్జున్ , ఆలస్యం రంగయ్య , పెనుగొండ హర్ష , వాడే పల్లి బిక్షపతి , కొమ్మెజు శ్రీనివాసరావు , గండమళ్ళ సుధాకర్ , రత్న చారి , డాక్టర్ చిన్ని , యాకయ్య , వీరి తదితరులు పాల్గొన్నారు.

